www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం 30 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :34 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు మార్గదర్శకాలు విడుదల

దేశవ్యాప్తంగా పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్రం దాదాపు 72,300 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. దీని కోసం రూ.2,000 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.10,900 కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఉచిత ఛార్జర్లను అందించే నిబంధనకు అంగీకరిస్తే ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్సులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్న ప్రదేశాల్లో ఈవీ ఛార్జింగ్ పరికరాలపై 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు.

## తెలంగాణ బతుకమ్మకు
# రెండు గిన్నిస్ రికార్డులు



- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది
- పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు
- ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం

హైదరాబాద్

తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం - మిగతా3లో




## 'కన్సల్టెంట్‌గా పనిచేశా..
## రూ.241 కోట్లు సంపాదించా

- జన్ సురాజ్ నిధులపై ప్రశాంత్ కిషోర్
- పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయి
- పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించా
- 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా
- రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా'

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను
# భరతం పడతాం

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
- తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయి
- తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయి
- కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించాం

హైదరాబాద్

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం - మిగతా3లో




## 42 శాతం రిజర్వేషన్ వల్ల
# ఎవ్వరికి నష్టం రాదు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలి
- 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయి

హైదరాబాద్

42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకోవాలని ఆయన - మిగతా3లో



# మోగిన నగారా



### మూడు విడతల్లో పంచాయితీలు
### రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన
- మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు
- 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది.



3



## రాజీనామాలు
## చేయకపోతే తొలగింపులే

- నేడే లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం.
- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమం అమలు



## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ
## కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం
- అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం
- ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు



## రాహుల్
## ప్రాణాలకు ముప్పు

- అమిత్ షాకు కాంగ్రెస్ సంచలన లేఖ
- ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం
- ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుంది
- రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ప్రకటన చేశారు
- రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి

# స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి
- బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయి
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాం






# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

- విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చింది
- రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి
- ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపణ
- ఉదయమే జనం వచ్చినా.. కావాలనే విజయ్ ఆలస్యంగా: కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

# కరాటే క్రీడలో అల్లూరి జిల్లా రామారావుకు జిల్లా అధ్యక్ష పదవి

**కొత్తవలసలో డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ చీఫ్ లక్ష్మణరావు చేతుల మీదుగాసర్టిఫికెట్ అందజేత**

**వారల్డ్ పూనా కోసి శోటోకాన్ కరాటే అభివృద్ధికి కొత్త నాయకత్వంపూర్తి**




**సామాన్యుడి అస్త్రం పాడేరు :** విజయనగరం జిల్లా కొత్తవలస గ్రామంలో సెప్టెంబర్ 28న వైభవంగా జరిగిన కార్యక్రమంలో వరల్డ్ పూనా కోసి శోటోకాన్ కరాటే (డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ) ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఏ. లక్ష్మణరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి ఏ. రామారావుని డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ జిల్లా ప్రెసిడెంట్ గా నియమిస్తూ సర్టిఫికెట్ అందజేశారు. ఈ ఘన కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ఎం. గౌరీ శంకర్ మరియు అనేక ప్రముఖ శోటోకాన్ తరపుండిన వారు పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పశ్చిమ శైలిలో ప్రసిద్ధి గాంచిన కోసి శోటోకాన్ కరాటే క్రీడ తీసుకువచ్చే విలువలను గ్రామీణ ప్రాంతంలో మరింత విస్తరించడం లక్ష్యంగా ఈ నియామకం జరిగింది. రామరావు మాట్లాడుతూ, కరాటే క్రీడ ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, శారీరక ప్రాణవాయువు సాధ్యమవుతుందని, యువతకు ఇది సేవ చాలనీన్ మార్గమని చెప్పారు. రామారావు తన నాయకత్వంతో రాష్ట్ర స్థాయిలో క్రీడాభివృద్ధికి పాటి వంతు బాధ్యత తీసుకొని, శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన క్రీడాకారులను ముందుకు తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం స్థానికంగా కూడా ఉత్తేజాన్ని పెంచి, క్రీడాభిమానులకు ప్రజ్ఞానవేదికగా మారింది. కొత్తవలస గ్రామంలోని క్రీడాకారులు, యువత ఈ నియామకాన్ని గౌరవంగా చూస్తూ అండగా నిలవటానికి టికిట్కించినట్టు తెలుస్తోంది. రాజ్య స్థాయిలో కరాటే క్రీడ అభివృద్ధికి ఇది మైలురాయి అని సంఘ సభ్యులు భావిస్తున్నారు.ఈ నియామకం ద్వారా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో కరాటే ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం ఆశాజనకంగా నిలిచింది.

# సీమకొండ రహదారిపై ప్రజల ఆవేదన వెల్లువ

**- లిగిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన**

**- 30 గ్రామాల ప్రాణహిత మార్గం పాడుబడిపోయింది**

**-రోడ్డు అభివృద్ధిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** "పాడుబడిన సీమకొండ రహదారి అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గుల్లెలి పంచాయతీలోని సీమకొండ ప్రధాన రహదారి అత్యంత దారుణ స్థితిలో ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ప్రజలు, గిరిజన విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. " 30 గ్రామాలకు ఒకే రవాణా ఆధారం ప్రతి రోజూ తారాబు (పిట్టలబొర్రా) జలపాతానికి వెళ్తున్న పర్యాటకులతో పాటు, చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలు తమ నిత్యావసరాల కోసం ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు గోతులు, లోతులు పెరగడంతో వాహనాలు నడవలేని స్థితి ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. " వైద్యం అందని దుస్థితి రోడ్డుపై మరమ్మత్తులు జరగకపోవడం వల్ల అంబులెన్సులు గ్రామాల్లోకి రాక, రోగులను డోలిమోతలలో మోసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబూజీ, బూడిదే మాధవరావులు వాపోయారు. అంతేకాకుండా పర్యాటకులు రహదారి స్థితి చూసి వెను దిరుగు తుండడంతో, స్థానికులకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ""అధికారులు వెంటనే స్పందించాలి గత నెలలుగా పత్రిక రూపంలో, వినతిపత్రాల రూపంలో అధికారులకి సమస్య వివరించుకున్న తరుణంలో ఇప్పటికీ స్పందన లేకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోందని నిరసన కారులు చెప్పారు. జిల్లా అధికారులు తక్షణమే చొరవ తీసుకొని సీమకొండ రోడ్డు మరమ్మత్తులు చేపడితే ప్రజల ఆవేదనకు ఊరట కలుగుతుందనిలి కోరారు. ప్రజల పెద్ద ఎత్తున పాల్గొనిక ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై తమ డిమాండ్లను గట్టిగా వినిపించారు.

## సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను కి కేటాయించాలని

- బానోతు రాంబాబు,జాయింట్ సెక్రటరీ



**సామాన్యుదు అస్త్రం వైరా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను మా యొక్క (కామన్ సర్వీస్ సెంటర్ ) కి కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరి రాంబాబు గారు, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ .ప్రవీణ్ కుమార్ ,రవి గార్లు ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. గ్రామీణ /పట్టణ స్థాయిలో ఉన్నటువంటి మా యొక్క సి.ఎస్.సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు మరియు కొన్ని రాష్ట్ర సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తా ఉన్నాం. అలాగే మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ ఉన్నాం తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలని ఈరోజు ఈ కార్యక్రమం ద్వారా వినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే రోజు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పాల్గొనడం జరిగింది.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలి.

**ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలి.**

**ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి.ఏపీ ఆదివాసి జేఏసీ.**





**సామాన్యుదు అస్త్రం రంపచోడవరం:** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమాకల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం మండల కేంద్రంలో ఉన్న యుటిఎఫ్ భవనం నందు ఈరోజు ఆదివాసీల అఖిలపక్ష సమావేశం ఆదివాసీ నిరుద్యోగుల సంఘం,ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.కావున ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలని,ఐటీడీఏ బైలా మరియు గురుకుల బైలా ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలు,ప్రమోషన్స్ మరియు బదిలీలు జరగాలని,ఎన్నికల ముందు ఏపీ సీఎం అరకలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ప్రత్యామ్నాయ జీవో ఇస్తానన్న హామీ నిలబెట్టుకోవాలన్నారు.ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని,ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు ఆదివాసీ నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి నిరుద్యోగులంతా శాంతియుత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు.

## వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం పలకలు పెన్నులు ఇవ్వడం జరిగింది




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జై వాసవి జై జై వాసవి స్థానిక అంబేద్కర్ నగర్ ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా పార్కులో గల శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రుల భాగంగా అమ్మవారి ఈ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భాగంగా ఈరోజు వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం పలకలు పెన్నులు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వాసవి క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు తాదూరి సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత ఆలేరు సెక్షన్ లోని శ్రీ దేవరాజు ఎలేందర్ ట్రాక్ మెయింటెనర్ ఈరోజు సికింద్రాబాద్‌లో డిర్ఎం/సికింద్రాబాద్ నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. యాక్టింగ్ కీమాన్ 3బి గా పనిచేస్తున్నప్పుడు వెల్డ్ క్రాక్‌ను గుర్తించడం ద్వారా మరియు ఇటీవల ఆగస్టు నెలలో జరిగిన ప్రమాదాన్ని నివారించడం ద్వారా ఆయన సకాలంలో తీసుకున్న చర్యకు ఈ అవార్డు లభించింది. శ్రీ ఏలెందర్ రైల్వే కార్మికుల నాయకుడు కూడా, ఆలేరు స్టేషన్‌లో గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ ఎస్ సి ఆర్ ఎమ్ యు (సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్)లో బ్రాంచ్ సెక్రటరీ పదవిని నిర్వహిస్తున్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తపేట, రావులపాలెం మండలాలు ప్రత్యేకంగా అప్రమత్తత అవసరం

**గ్యాంగ్‌ల దొంగతనాల ముప్పుపై ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరిక**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** అమలాపురం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలు, రాబరీలకు పాల్పడే గ్యాంగ్‌లపై ఓ కన్నేసి ఉంచాలని జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దార్ గ్యాంగ్, అలాగే మహారాష్ట్ర మరియు ఉత్తరప్రదేశ్‌లకు చెందిన మరికొన్ని గ్యాంగ్‌లు గత పది రోజులుగా నెల్లూరు, కాకినాడ, నల్లజర్ల వంటి ప్రాంతాల్లో రాబరీలు మరియు ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించడం జరిగింది.ఈ గ్యాంగ్‌లు ఉమ్మడి తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా చురుగ్గా ఉన్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. వీరు పగటిపూట ఒంటరిగా ఉన్న మహిళల ఇళ్లను, తాళాలు వేసిన ఇళ్లను గమనించి, రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం, ఆలమూరు, మండపేట, రామచంద్రపురం, అమలాపురం, రాజోలు, ముమ్మిడివరం ఏరియాల్లో ఈ గ్యాంగ్‌లు దొంగతనాలు చేసే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు విజ్ఞప్తి: మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే, వెంటనే దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించవలసిన నంబర్లు: అమలాపురం ఫోన్: 7601047473, 9440796549 ఫోన్: 9440473215 ప్రజల సహకారంతో నేరాలను అరికట్టాలని పోలీసులు కోరుతున్నారు

## బిందు, తుంపర్ల సేద్యం పరికరాలపై రైతులకు పెద్ద రాయితీ




**సామాన్యుడి అస్త్రం న్యూస్ పాడేరు :** జి.ఎస్.టి 12% నుండి 5%కు కుదింపురైతు వాటా కేవలం 2.5 మిగిలిన భారాన్ని భరిస్తోంది ప్రభుత్వం సూక్ష్మనీటిపారుదల పథకం క్రింద రైతులకు కలిసొస్తున్న ఆర్థిక తోడ్పాటురైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకొని రాయితీని సులభంగా పొందండి వార్తా కథనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం సూక్ష్మ నీటి పారుదల పథకం ద్వారా బిందు (డ్రిప్) మరియు తుంపర్ల (స్ప్రింక్లర్) సేద్యం పరికరాలపై విధించే జి.ఎస్.టి రేటును 12% నుండి 5%కు తగ్గించింది. ఇందులో కూడా రైతుల నుండి కేవలం 2.5% మాత్రమే వసూలు చేయబడుతుంది. మిగిలిన 2.5% జి.ఎస్.టి మొత్తాన్ని ప్రభుత్వం భరించే నిర్ణయం తీసుకుంది.ఈ సదుపాయం ద్వారా చిన్న, తక్కువ నీటి వనరులపై ఆధారపడే రైతులు కూడా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను అందించే సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతను అవలంబించే అవకాశం కలుగుతుంది.జిల్లా సూక్ష్మ సేద్యం అధికారి ఎ. రాజశేఖరం మాట్లాడుతూ "బోరు లేదా బావి నీటి వనరు కలిగిన రైతులు, కరెంటు కనెక్షన్ లేదా సోలార్/డీజిల్ మోటార్ వున్న రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో తమ పేరును నమోదు చేసుకోవడం ద్వారా ఈ రాయితీని పొందవచ్చు" అని వివరించారు.ఈ పథకం అమలుతో పంటల ఉత్పాదకత పెరగడం, నీటి వినియోగం తగ్గడం, రైతుల ఆదాయంలో మెరుగుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు.రైతులు ఈ సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా సూక్ష్మ సేద్యం విభాగం విజ్ఞప్తి చేసింది.

# ఫేస్ - 2 లో మంజూరై ఆగిన పనులు తిరిగి ప్రారంభించండి





**బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలి**

**పి.ఎమ్.ఆర్.సి లో ఎకడమిక్ సెల్ ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అరుకు :** ఫేస్ - 2 లో మంజూరై ఆగిన పనులు తిరిగి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను దిశానిర్దేశం చేశారు. సోమవారం సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో సీఎం హామీ పనులు పై ఏ టి డబ్ల్యూ ఆశ్రమ స్కూల్ రబ్బలగూడ లో సమగ్ర గిరిజన ఇంజనీరింగ్ , పంచాయతీ రాజ్, విద్యాశాఖ ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫేస్ టూ లో పనులు ఏ ఏ ఇంజనీరింగ్ శాఖకు మంజూరయ్యాయని ఆరా తీశారు. ఫేస్ 1, లో మంజూరైన పనులన్నీ సకాలంలో పూర్తయినందున జిల్లాలో ప్రజలందరూ సంతృప్తి చెందారని అన్నారు. ఫేస్ 2, లో ఆగిపోయిన పనులు ఏ టి డబ్ల్యూ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలిసి తిరిగి సందర్శించి వాటి స్థితిగతుల పై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. లేటెస్ట్ ఫోటోస్ తీసుకుని యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఫేస్ టూ కి ఇన్పుట్ డేటా షీట్ తయారు చేయాలని సూచించారు. ఫేస్ టూ లో మొదలుకాని పనులకు ప్రతిపాదనలు అక్టోబర్ 10లోగా పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మండల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన టాయిలెట్స్ జాబితాను ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు కలిసి తనిఖీ చేసి తయారు చేయాలని ఆదేశించారు. జాబితాను పగడ్బందీగా తయారు చేయాలని ఆదేశించారు లేదా చర్యలు తప్పవని తెలిపారు. ఎస్ ఎమ్ ఐ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి (ఎఫ్ ఎల్ ఎన్) టీచర్స్, ఎంఈఓస్, హెచ్ఎంస్ తప్పకుండా హాజరు అవ్వాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైన్స్ కి బేస్ లైన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తయింది అని తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా ఈ ట్రైనింగ్ కార్యక్రమం చెయ్యాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో ట్రైనింగ్ ప్రోగ్రాం తనిఖీ చేస్తామని అన్నారు. జిల్లాలో రాబోయే కాలంలో కూడా పరీక్షలలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా చేస్తామని తెలిపారు. పాఠశాలల్లో ఎక్కడైతే పూర్ పర్ఫామెన్స్ ఉందో ఆ సంబంధిత టీచర్, హెచ్ఎం, ఏ టి డబ్ల్యూ , ఎంఈఓస్ పై చర్యలు తప్పవని తెలిపారు. ఐటీడీఏ వారీగా పీఎంఆర్సి లో అకాడమిక్ మోనిటరింగ్ సెల్ ప్రారంభిస్తామని అన్నారు. విద్యాశాఖ నుంచి సిబ్బందిని డిప్యూటీ చేసి అకాడమిక్ పెర్ఫార్మెన్స్, లర్నింగ్ అవుట్ కమ్స్, ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ కార్యక్రమం పై పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, వెర్చువల్ లో రంపచోడవరం మరియు చింతూరు పిఓ బి. స్మరణ రాజ్, శుభం నొక్వాల్, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, డిఈఓ పి.బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఈఈ లు, పంచాయతీరాజ్ ఈఈ లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, 22 మండలాల ఏఈలు, డిఈ లు,22 మండలాలు ఎంఈఓ లు, హుకుంపేట మండల ఇంచార్జి డీఈవో హుకుంపేట మండల ఎంఈవో, చెల్లయ్య.ఏటిడబ్ల్యూఓ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఏనాటికైనా అంతిమ విజయం న్యాయాన్నిదే.

**అంబేద్కర్ రాజ్యాంగం ముందు మీ రెడ్ బుక్ రాజ్యాంగం నడవదు.**

**ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఎవరినైతే ఇబ్బంది పెడుతున్నారో ప్రతి ఒక్కరి పేరు డిజిటల్ బుక్ లో నమోదు అవుతుందన్న విషయం ఎవరు మర్చిపోవద్దు.**

**అంటూ ఘాటుగా వ్యాఖ్యానించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్.**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఆంధ్రప్రదేశ్లో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ వైఎస్ఆర్సిపి నాయకులపై, కార్యకర్తలపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన చివరకు న్యాయమే గెలుస్తుందని, అక్రమ మద్యం కేసులో పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డి ఏసీబీ కోర్ట్ బెయిల్ మంజూరు చేయడాన్ని స్వాగతించిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్. అసలు ఏ రకమైన లిక్కర్ స్కాం జరగలేదని,తాను ఏ తప్పూ చేయలేదంటూ జులై 19న స్వచ్ఛందంగా సిట్ అధికారుల ఎదుట హాజరైన మిథున్ రెడ్డి ని అదే రోజు కక్షపూరితంగా, సిట్ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఏసీబీ కోర్టు మద్యం అక్రమ కేసులో 71 రోజుల తర్వాత ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ మంజూరు చేసిందని, చివరకు న్యాయమే గెలిచిందని, కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులపై కార్యకర్తలపై ఎన్ని తప్పుడు కేసులు బనాయించిన, ఉన్నత న్యాయస్థానాలు కోర్టు ఎన్ని మొట్టికాయలు వేసిన, ప్రభుత్వం తీరు మారటం లేదని దుయ్యబట్టారు.అంబేద్కర్ రాజ్యాంగం ముందు రెడ్బుక్ రాజ్యాంగం పనిచేయదని చివరకు న్యాయమే గెలుస్తుందని దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మిథున్ రెడ్డి బెయిల్ మంజూరు కావడమేనని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో నుండి ఈరోజు బెయిల్ పై విడుదలవుతున్న మిథున్ రెడ్డి కు సాదరంగా ఘణ స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు.

## కొత్తపేట సహస్ర స్వీట్ షాప్ లో అగ్ని ప్రమాదం

**దగ్ధమైన షాపుని పరిశీలించి బాధితులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** కొత్తపేటకు చెందిన సహస్ర స్వీట్ షాప్ లో మంటలు చెలరేగాయి. యజమాని దొంగ రమేష్ బాబు స్వీట్స్ తయారు చేస్తుండగా గ్యాస్ పైపు లీక్ అయ్యి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి పక్కనే నెయ్యి ,ఆయిల్ డబ్బాలు ఉండడంతో చుట్టుపక్కల ఉన్న వస్తువులకు మంటలు వ్యాపించాయి. షాప్ లో ఉన్న మెటీరియల్ మొత్తం అగ్నికి ఆహుతి అయింది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. స్థానిక నాయకుల సమాచారంతో అటువైపుగా వెళున్న మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మార్గ మధ్యములో ఆగి దొంగ రమేష్ బాబును మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ కురు కురు ప్యాకెట్లను అరికట్టండి


**ఆలమూరు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం కార్యదర్శి కొడమంచిలి హరీష్.**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ:** ఆలమూరు మండలం.పిల్లల ఆరోగ్యాన్ని కరాబు చేస్తున్న నకిలీ కురుకురు ప్యాకెట్లను నిషేధించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటల్లోచ్యువల్ ఫోరం కార్యదర్శి.కొడమంచిలి హరీష్ సోమవారం ఆలమూరు మండల పరిషత్ లో గ్రీన్ గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేశారు.ప్రముఖ కంపెనీలు తయారు చేసిన కురుకురు ప్యాకెట్లను కూడా తినవద్దని వైద్యులు సూచిస్తున్నారని అలాంటిది ఇబ్బడి ముప్పిడిగా పుట్టుకొస్తున్న నకిలీ కురుకురు ప్యాకెట్లు వల్ల చిన్నారుల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. రసాయనాలు,రంగులు వాడి ఆకర్షణీయమైన ప్యాకెట్లులను తయారుచేసి పల్లి పల్లెకు దారుణంగా విక్రయిస్తున్నారన్నారు. పిల్లలు వాటిని తిని తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వెంటనే వీటిపై చర్య తీసుకుని ఫుడ్ ఇన్స్పెక్టర్ చే తనిఖీలు నిర్వహించాలని హరీష్ డిమాండ్ చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ప్రతివాడ నూక దుర్గారాణి



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మండపేట నియోజకవర్గం. దేవి నవరాత్రులు సందర్భంగా మండపేట పట్టణంలో గల దుర్గమ్మ తల్లి దేవాలయాలను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం దర్శించుకున్నారు.15వ వార్డులో సంతాన గణపతి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 26వ వార్డులో వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకొని కుంకుమార్చన, సరస్వతి పూజలు చేశారు. అనంతరం కలువపువ్వు సెంటర్ వద్ద వేంచేసియున్న దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌన్సిలర్ నీలం దుర్గ, ,గ్రంథి శ్రీనివాసు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెంకే గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణ లో భాగంగా పేద మధ్య తరగతి ప్రజలుకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం:

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం పాడేరు:** అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ లో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కిరాణా దుకాణాలు లో ప్రజలను కలుస్తూ నూతన జీఎస్టీ సంస్కరణ విధానం కోసం వివరించారు ఏ ఏ సరుకుల పైన ప్రజలకు ఎంత లబ్ది చేకూరుతుంది అనే దాని గురించి వివరించారు. ప్రతీ కుటుంబానికి 15000/- వరకు లాభం కలుగుతుందని వ్యవసాయ యంత్రాంగాలపై 12% నుండి 5% కి తగ్గింది అని బియ్యం పాలు కూరగాయలపై 0% జీఎస్టీ అని ఐటీ ఉద్యగుల వరంగా జీఎస్టీ తగ్గింపు జీఎస్టీ సంస్కరణ వలన యువత వెలుగులు మరియు నూతన ఒరవడి ఆరంభమైంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు నిర్మలా యూనిట్ ఇంచార్జి లు లక్ష్మణ్ సుందర్ నరేంద్ర టీడీపీ సీనియర్ నాయకులు వీరమల్లు శివ పుష్పానందం శ్యామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీ బాయ్" నువ్వు మరింత ఎదగాలి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచన..**

**"జర్నలిస్టు కేపీ"నీ శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే..**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జర్నలిస్టు కేపీని కోరారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికైన నేపథ్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయనను అభినందించి శాలువా కప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు నాయకుడిగా ఇంతింతై ఎదుగుతూ, మరోవైపు సామాజిక సేవలో కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతూ కెపి సర్వత్రా ప్రశంసలు పొందుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉండాలని అన్నారు. తాను కూడా జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ పి. రఘు, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా యాదవ్, వెల్జర్ల సీనియర్ నాయకులు వాడియాల నరసింహారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మైనార్టీ నాయకులు జమ్రుద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జంగారి రవి, యువ నాయకులు జెట్టా మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## మాజీ ఎంపీపీకి నాయకుల పరామర్శ



**-సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు మాతృమూర్తి పరమపదించారు. ఇ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల నాయకులు మృతురాలు డప్పు సాయమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సైదుపల్లి వెంకట్ రెడ్డి, నాయకులు జి.సూదకర్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవిందర్ యాదవ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డేవిడ్,రేణురెడ్డి,మచ్చేందర్,వెంకటయ్య,చెన్నయ్య, మైసయ్య, డిగ్రీ కృష్ణ,ఆరీఫ్,జనార్ధన్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప నగర్ అయ్యప్ప యూత్ ఆవరణలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు 8వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప యూత్ సంఘం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో 8వ రోజు అమ్మవారు మహా సరస్వతి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ లిశ్రీ తుంకుంట నర్సారెడ్డి, పాల్గొని అమ్మ దయ ఉంటే అంతా మంచే జరుగుతుందని ఆ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార?హన్, సుగుందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి ఎమ్మెసీ డైరెక్టర్, గడిపల్లి శ్రీనివాస్, గుంటూకు శ్రీను, కన్నాయదవ్, సబ్బాని నరేష్, జగన్, బాలు, నారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి, అభి, రాకేష్, సాయి, సాయికిరణ్, మధు, శ్రవణ్ అయ్యప్ప కాలనీ ఉపాధ్యక్షుడు జంగం రమేష్ గౌడ్. అయ్యప్ప యూత్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రశ్నిస్తే కేసులా

**కేసు పెట్టినందుకు సీఐ కు ఇప్పటికీ స్పందించని స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు**

**దస్తగిరి లింగం మృతి దేవుడు ముందే మాకు చెప్పుంటే పర్మిషన్ తీసుకునేవాళ్ళం**

**మమల్ని ఏమన్నా చేయండి.... భాదిత కుటుంబాన్ని మాత్రం ఆదుకోండి**

**రాజ్యాంగ హక్కులను కాలరాయడం మీకే చెల్లింది... పసుపుల ప్రశాంత్**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** అకారణంగా ఒక కుక్కను చంపితే ఎన్నో సంఘాలు పోరాడుతున్న ఈ తరుణంలో విధి వైపరీత్యం వల్ల, నాయకుల నిర్లక్ష్య ధోరణితో ఒక మనిషి నిండు ప్రాణం పోతే, చనిపోయిన మనిషిని నమ్ముకున్న భార్యా పిల్లల పరిస్థితి రోడ్డున పడుతుంటే, అటువంటి బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరగాలని కోరడం ప్రజాస్వామ్యంలో ఇంత తప్పా? అని భారతీయ జనతా పార్టీ నాయకుడు పసుపుల ప్రశాంత్ ప్రశ్నిస్తున్నారు. అన్యాయమైపోతున్న దస్తగిరి లింగం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సామరస్య పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేస్తే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మృతదేహాన్ని పక్కకు జరపాలని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని, ధర్నా చేయడానికి పర్మిషన్ తీసుకోలేదని అందరిపై లాఠీ చార్జ్ చేయడం న్యాయమేనా అని ప్రశ్నిస్తూ, ఒకవేళ దస్తగిరి లింగం ముందే చనిపోతాడని మేము ఊహించి ఉంటే కచ్చితంగా పోలీసుల పర్మిషన్ తీసుకునే వాళ్ళమని, లేక బ్రహ్మంగారిలా కాలజ్ఞానమైన తెలిసి ఉంటే పోలీసుల పర్మిషన్ తీసుకునే వారిమని, పోలీసులు అధికారంలో ఉన్న నాయకులకు తొత్తులుగా మారకుండా, ప్రజల డబ్బుల చేత జీతాలు తీసుకునే ప్రతి ఒక్క అధికారి ప్రజలకు మేలు చేసే విధంగా తమ అధికారాన్ని వినియోగించాలి కానీ, నాయకులకు ఊడిగం చేయడానికి మీకు రాజ్యాంగం అధికారం ఇవ్వలేదని విషయాన్ని గ్రహించాలని అన్నారు. ఇప్పటికీ ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం, ఆ కుటుంబానికి న్యాయం చేయకపోవడంపై ఆంతర్యం ఏమిటో తెలియ జేయాలన్నారు. ఒక ప్రతిపక్ష నాయకునిగా బ్రిడ్జ్ నిర్మాణం పై అప్పట్లో ధర్నాలు నిర్వహించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయిన ఎమ్మెల్యే, అభివృద్ధి నిర్మాణం లేకపోవడం వలన ఇప్పటికే ముగ్గురు మృతి చెందారని ఆ మృతికి కారణంగా ప్రస్తుత ఎమ్మెల్యే పై కూడా కేసులు నమోదు చేయాలని, వాటిని ప్రభుత్వ కేసులు గానే పరిగణించాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యుతంగా ధర్నాలు నిర్వహించడం కూడా తప్పా, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేయడం తప్పయితే, మరి ధర్నాలు ఎక్కడ చేయాలో తెలియజేయాల్సిన అవసరం పోలీసులకు ఉందని, ఒకవేళ సొంత పార్టీ వాళ్లకే ఈ విధంగా జరిగితే ఎమ్మెల్యే ఇప్పటివరకు స్పందించకుండా ఉంటాడా, సొంత పార్టీ వాళ్లు ఇలా చేసే వారి పైన కూడా కేసులు బనాయింపజేస్తాడా అని అడుగుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పోలీసులు రాజకీయ నాయకుల పక్షాన నిలబడి ప్రజలకు అన్యాయం చేస్తుంటే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ నిలబడుతుందని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తుంటే ప్రజా పాలన అని చెప్పుకుంటున్న నాయకులు పోలీసులను వాడుకొని అరెస్టులు చేస్తూ కేసులు బలాయిస్తుంటే అసలు ప్రజాస్వామ్యం ఉందా అని అనుమానం తలెత్తుతుందని అన్నారు. మాపై కేసులు పెట్టుకుంటే ఎన్నైనా పెట్టుకోండి కానీ బాధితులకు మాత్రం న్యాయం చేయండి అంటూ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా మమ్మల్ని ఒక ప్రతిపక్ష పార్టీ గానే పరిగణిస్తున్నారు తప్ప బాధితుల తరఫున పోరాటం చేస్తున్నామనే విషయాన్ని అటు పోలీసులు కానీ ఇటు నాయకులు కానీ గ్రహించలేకపోతున్నారని, ఇప్పటికైనా మృతి చెందిన దస్తగిరి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు...

## దుర్గామాత అనుగ్రహంతో ఆటంకాలు తొలగాలి

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**కోటమైసమ్మ ఆలయంలో దుర్గ మాత పూజా,అన్నప్రసాద కార్యక్రమం**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**దేవునిపల్లిలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరి ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని కోటమైసమ్మ ఆలయంలో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే దేవునిపల్లిలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం బీఆర్ఎస్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్,కానుగు అనంతయ్య,ప్రేమలత యుగేందర్,అల్లోళ్ల శ్రీనివాస్ గౌడ్,పిల్లి శేఖర్,మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాదవి రవీందర్,కిషన్ నగర్ మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు చెరుకు శివ,జయంత్ రెడ్డి,చించొడ్ గ్రామ అధ్యక్షులు బాలరాజ్, రైతు కాలనీ నాయకులు మల్లేష్ గౌడ్,సంపత్,సాయి,శివ,కార్తీక్ గౌడ్,నవీన్,దినేష్ సాగర్ దేవునిపల్లి గ్రామ నాయకులు ప్రశాంత్,మల్లేష్ యాదవ్,కుర్వ కుమార్,సురేష్, యాదయ్య, రాకేష్,ఈశ్వర్, సుమన్ ఆంజనేయులు,ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు..

## జనగామ జిల్లాకు చెందిన కొయ్యడ రవి గోవాలో జరిగిన అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ డిప్లమా పొందిన కొయ్యడ రవి




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జపాన్ కరాటే అసోసియేషన్ మాన్సూన్ క్యాంప్ గోవా విజయవంతంగా ముగిసింది గోవా లో సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు జరిగిన జపాన్ కరాటే అసోసియేషన్ మాన్సాన్ ట్రైనింగ్ క్యాంప్ లో జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించబడినవి. ఈ పరీక్షల్లో కొయ్యడ రవి ఇంటర్నేషనల్ సడన్ బ్లాక్ బెల్ట్ లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మనీ కుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ టీం సభ్యులు అభినందించారు ఈ సందర్భంగా వరల్డ్ చీఫ్ ఎగ్జామినర్అలాగే తెలంగాణ ఏపీ సీఎం చీఫ్ రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో డాన్ గ్రేడింగ్ సర్టిఫికేట్ అందజేయబడింది మాస్టర్ రవి శిష్యులు జపాన్ మాస్టర్స్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు శిక్షణ పొందినారు ఈ విజయాన్ని తోటి మాస్టర్స్ మరియు జనగామ జిల్లా ప్రజలు హర్షిస్తూ అభినందనలు తెలిపారు

## పల్లె గంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్నాటి కార్తీక్





**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డికి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెవైఎం రాష్ట్ర నాయకులు పల్నాటి కార్తీక్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గంగారెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి శాలువా, బొకే తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అనిల్, చందనాల శ్రీనివాస్, తోట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఘన సన్మానం

**మేర యువ భారత్ కమిటీ సభ్యుడిగా గోపాల పాత్రుడుమినుముల గోపాల పాత్రుడు నియామకానికి బీజేపీ అభినందనలుజిల్లా స్థాయి గౌరవం**



**సామాన్యుడి అస్త్రం పాడేరు:** అల్లూరి జిల్లా హుకుంపేట మండలానికి చెందిన యువ నేత గోపాల పాత్రుడు సత్కారంవార్తఅల్లూరి సీతారామ రాజు జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో, మేర యువ భారత్ జిల్లా ఎంపిక కమిటీ సభ్యులుగా ఇటీవల నియమితులైన మినుముల గోపాల పాత్రుడిని ఘనంగా సన్మానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు, అనేక మంది నాయకులు, యువ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులు, "యువ భారత్ కమిటీలో గోపాల పాత్రుడు నియామకం పార్టీకి గుర్తింపు తీసుకొచ్చే నిర్ణయం. ఆయన కృషి, నిబద్ధతతో ప్రాంతీయ యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు" అని అభిప్రాయపడ్డారు. యువత ఆధారంగా బీజేపీ బలోపేతం కావడంలో ఇలాంటి ఉద్యమకారుల భాగస్వామ్యం చాలా అవసరమని నేతలు పేర్కొన్నారు.గోపాల పాత్రుడు మాట్లాడుతూ, తన నియామకాన్ని పార్టీకి అంకితం చేసుకుంటూ, యువజన సమస్యల పరిష్కారంలో అనుక్షణం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున పూర్ణకుంభంతో ఆహ్వానం, పూలమాలలు, శాలువాతో గౌరవించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్యకర్తలు హర్షధ్వానాలు చేస్తూ సన్మానం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పాత్రుడు మాట్లాడుతూ "మేర యువ భారత్ జిల్లా ఎంపిక కమిటీ సభ్యుడిగా నాకు దక్కిన ఈ గౌరవం నిజంగా పార్టీ ఆశీస్సుల ఫలితం. నా నియామకాన్ని అల్లూరి జిల్లాలోని పార్టీ కార్యకర్తలకు అంకితం చేస్తున్నాను. దేశానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా యువతను చైతన్యపరిచే దిశగా కృషి చేస్తాను. పార్టీ పట్ల విశ్వాసం ఉంచి, ఎల్లప్పుడూ నిస్వార్థంగా పని చేసే ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతాను. యువత సమస్యల పరిష్కారం, వారికి స్ఫూర్తి కల్పించడం నా బాధ్యతగా భావిస్తున్నాను."అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు మతం ,శాంతి కుమారి, బీజేవైఎం, మోర్చా అల్లూరి జిల్లా అద్యక్షుడు పాంగి,మత్యకొండబాబు, బీజేపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యి అభినందనలు తెలిపారు.

# గచ్చిబౌలిలో బిఆర్ఎస్ నేత కొమిరిశెట్టి సాయిబాబా అరెస్ట్



**సామాన్యుడి అస్త్రం, గచ్చిబౌలి:** రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ రద్దుపై బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈరోజు (సెప్టెంబర్ 29, 2025) శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఐటీ కారిడార్ ద్వారా మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ, రెండో దశ మెట్రో శిలాఫలకం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీగా ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఆందోళన సందర్భంగా ఆయనను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అనంతరం మాట్లాడుతూ సాయిబాబా గారు, "మా ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఎన్నో ఆశలతో ఐటీ కారిడార్ ద్వారా ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో సౌకర్యాన్ని కల్పించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలిస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డురం. మేము దీన్ని వ్యతిరేకిస్తున్నాం. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్‌లోనే ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ నిరసనలో శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన అనేక మంది బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి యువ కార్యకర్త పి.ప్రశాంత్ మరో 14 మందిపై కేసు నమోదు

**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లిన ఘటన**

**రహదారిపై ఏలాంటి అనుమతి లేకుండా ఆందోళనకు దిగిన ఫలితం**



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణ బిజెపి కార్యకర్త పసుపుల ప్రశాంత్ పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. గత శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలోకి ఆందోళన చేయడానికి చొచ్చుకెల్లడం, అదేవిధంగా పట్టణంలో ఓల్డ్ హైవే రహదారిపై ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డు దిగ్బంధించి ఆందోళన చేపట్టిన విషయంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు నెలకొల్పిన దరిమిలా ప్రశాంత్ తో పాటు 14 మందిపై కేసు నమోదు చేశారు. కొందుర్గు మండలం ఎంకిర్యాల గ్రామానికి చెందిన దస్తగిరి లింగం ఇటీవలే ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందడంతో శవంతో ప్రశాంత్ మరియు మృతుని కుటుంబ సభ్యులు తదితర గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఓల్డ్ హైవేపై శవంతో రాస్తారోకో చేశారు. పోలీసులు రాస్తారోకోను భగ్నం చేయడానికి ప్రయత్నించే క్రమంలో ప్రశాంత్ మరికొందరు ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డారు. అంతేకాకుండా పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ఈ సంఘటనపై పోలీసులు అప్రమత్తమై ప్రశాంత్ తో పాటు 14 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు..

## మతం మారినా ఎస్సీ ఎస్టీ వారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారిచేయకూడదు

**పంజాల అశోక్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు -గజ్వేల్**



**సామాన్యుడి అస్త్రం గజ్వెల్** హిందూ మతానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ కులం వారు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేయడం వల్లన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విద్యా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్లు నిజమైన ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఈ రిజర్వేషన్లు దక్కడం లేదు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయిన తర్వాత కూడా హిందూ మతానికి చెందిన ఎస్సీ ఎస్టీ కులం సర్టిఫికేట్ పొందుతున్నారు కావున మత మార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేస్తే నిజమైన ఎస్సీ ఎస్టీ వారు నష్టపోతున్నారు కావున ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ కొరకు అప్లై చేస్తే పూర్తి విచారణ చేసిన తర్వాతే సర్టిఫికెట్ ఇవ్వగలరని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణి శేఖర్ మండల ప్రధానకార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల కార్యదర్శి చందు బిజెవైయం నాయకులు అనిల్ మండల నాయకులు గడ్డం నవీన్ మురారి లక్ష్మణ్ మహిపల్ మదు తదితరులు పాల్గొన్నారు

## అన్నారం ప్రకృతినివాస్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**సామాన్యుడి అస్త్రం, జిన్నారం :** సంగారెడ్డి జిల్లా అన్నారం ప్రకృతినివాస్ కాలనీలో బతుకమ్మ పండుగను అంబరాన్నంటిన సంబరాల మధ్య ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మహిళలు తమ తమ బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకున్న ఆడపడుచులు బతుకమ్మ గీతాల తాళానికి సొబగులు అద్దుతూ, పూలదండెల చుట్టూ ఆడిపాడి వాతావరణాన్ని పులకరింపజేశారు. ప్రకృతినివాస్ వేదికపై తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిధ్వనించగా, జానపద గీతాలు హాజరైన వారిని అలరించాయి. పూలతో అలంకరించిన బతుకమ్మలతో కాలనీ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో ప్రకృతిని ఆరాధించే అరుదైన పండుగ బతుకమ్మ అని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం ప్రకృతినివాస్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరి ఆనందంలో భాగస్వాములు అవుతున్నామని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసినట్టు తెలిపారు.

# భరతనాట్యం, జానపద నృత్యాలతో అలరించనున్న శిల్పారామం సంబరాలు

**సామాన్యుడి అస్త్రం, మాదాపూర్ :** హైదరాబాద్ మాదాపూర్ శిల్పారామం ప్రాంగణంలో నవరాత్రి, బతుకమ్మ దసరా సెలబ్రేషన్స్ సందడిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా "సారీస్ ఆఫ్ ఇండియా" మేళను డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండ్లూమ్స్, భారత ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ విభాగం మరియు వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మేళలో దేశవ్యాప్తంగా దాదాపు 100 చేనేత స్టాళ్లు ఏర్పాటు చేశారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, కాశ్మీరీ వంటి అరుదైన చీరలతో సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ పేర్చి సందర్శకులతో కలిసి ఆడి పాడి పండుగ వాతావరణాన్ని మరింత అలరింపజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా బెంగళూరు నుండి వచ్చిన వైష్ణవి నాట్యశాల గురువులు శ్రీ మిథున్ శ్యామ్, శ్రీ దీపక్ శిష్య బృందం భరతనాట్యం ప్రదర్శించారు. "గజవదాన బేడువే, అఖిలాండేశ్వరి, రంజని మాల, అమ్మ ఆనంద దాయిని, అయిగిరినందిని, అష్టలక్ష్మి" వంటి అద్భుత అంశాలను అనన్య, లక్షిత, నమ్రత, త్రిష్ణ, పర్ణిక, పూర్వీక, శాన్వి, స్వతిక, శ్రీజ, తపస్య, సహన తదితర విద్యార్థులు ప్రదర్శించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. రేపటినుండి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్



స్పాన్సర్‌షిప్‌లో తెలంగాణ, మహారాష్ట్ర, జమ్మూ, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల జానపద నృత్యాలను ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శించనున్నారు.

## రెండో దశ మెట్రో రద్దుపై ఆందోళన బిఆర్ఎస్ నేత కార్తీక్ రాయల అరెస్ట్



**సామాన్యుడి అస్త్రం, మాదాపూర్ :** హైదరాబాద్ రెండో దశ మెట్రో ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడాన్ని బిఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మాదాపూర్‌లో శిలాఫలకం వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ లీడర్ కార్తీక్ రాయల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీసులు ఆయనను, 107వ డివిజన్‌కు చెందిన పలువురు స్థానిక నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిపిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నడిపే స్తోమత లేకపోవడంతో పాటు అవగాహన రాహిత్యం కారణంగా ప్రాజెక్ట్‌ను రద్దు చేసి, శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేయడం దారుణమని విమర్శించారు. అరెస్టు అనంతరం కార్తీక్ రాయల మాట్లాడుతూ, "ప్రజల మేలు కోసం చేసే పనుల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని అరెస్టులు జరిగినా వెనకడుగు వేయం. మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

## శిలాఫలకం వద్ద బిఆర్ఎస్ నిరసనరవి యాదవ్ అరెస్టు



**సామాన్యుడి అస్త్రం, కొండాపూర్:** హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ రద్దుపై నిరసనలు కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ లీడర్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శిలాఫలకం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో పాల్గొన్న రవి యాదవ్‌తో పాటు 106వ డివిజన్‌కు చెందిన పలువురు స్థానిక నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తమ ప్రభుత్వంలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సౌకర్యార్థం రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నడపగల స్తోమత లేకపోవడంతో పాటు అవగాహన రాహిత్యం కారణంగా ప్రాజెక్ట్‌ను రద్దు చేయడమే కాకుండా, శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేయడం ప్రజలకు అవమానం చేశారని మండిపడ్డారు. అరెస్టు అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ, "ప్రజలకు మేలు జరగే పనుల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని అరెస్టులు జరిగినా వెనుకడుగు వేయం. కాంగ్రెస్ ప్రభుత్వం అకృత్యాలకు వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది" అని హామీ ఇచ్చారు.

## రాజేంద్రనగర్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన యోగేష్ గౌతమ్, ఐపీఎస్




**సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్ :** సైబరాబాద్ రాజేంద్రనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా యోగేష్ గౌతమ్, ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2018 బ్యాచ్ అధికారి. తన ప్రతిష్టాత్మకమైన కెరీర్‌లో వారంగల్‌లో శిక్షణతో పాటు, మహబూబాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా, హైదరాబాద్ నార్త్ జోన్ అదనపు డీసీపీగా, సైబరాబాద్‌లో డీసీపీ అడ్మినిస్ట్రేషన్‌గా, అలాగే నారాయణపేట్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ, "రాజేంద్రనగర్ జోన్‌లో దర్యాప్తు, నేరాల నివారణ, నేరాల గుర్తింపు, ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై దృష్టి పెడతాను. చట్టం మరియు శాంతి భద్రతలను కాపాడటమే కాకుండా, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించడానికి కృషి చేస్తాను" అని తెలిపారు.

## మేరా దేశ్ పహలే" ప్రదర్శన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, బీజేపీ నేతలు



**సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షంలో భాగంగా సెప్టెంబర్ 30న సాయంత్రం 5 గంటలకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, కొండాపూర్‌లో జరగబోయే "మేరా దేశ్ పహలే ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ" ప్రత్యేక ప్రదర్శన ఏర్పాట్లను గౌరవ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మాజీ అభ్యర్థి రవికుమార్ యాదవ్, సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంత్ నాయక్, బీజేపీ పదాధికారులు, సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోడీ గారి రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు తెలియని స్ఫూర్తిదాయక విశేషాలు ఈ ప్రదర్శనలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనలో పాల్గొని మోదీజీ జీవనయాత్రను తెలుసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనసేన నేత ప్రేమ కుమార్



**సామాన్యుడి అస్త్రం కూకట్ పల్లి:** దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గారు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ, "దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఆధ్యాత్మిక, సంప్రదాయ పరంపరలను ప్రతిబింబించే సందర్భాలు. ప్రజలు ఆధ్యాత్మికతను అనుభూతి చేసేవిధంగా, అందరికీ శాంతి, శ్రేయస్సు చేకూరాలని ఈ పూజలు కొనసాగుతాయి" అని తెలిపారు. పూజ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొని ఉత్సవానికి రంకారం చేశారు. అలాగే సమితి సభ్యులు భవాని ప్రసాద్, రాఘవేంద్ర, వంశీ, కిరణ్ తదితరులు కూడా ఈ పూజల్లో భక్తిగా హాజరై కార్యక్రమాన్ని మరింత ఉల్లాసభరితంగా మార్చారు. కూకట్‌పల్లి ప్రాంతీయ ప్రజలు, వాసీలు కూడా ఈ పూజల్లో పాల్గొని భక్తి, ఆనందాన్ని ఆనందంగా వ్యక్తం చేశారు. సాంప్రదాయ బతుకమ్మ పాటలు, పూజా విధులు, తీర్థప్రసాదాలు అందరికీ ఆనందాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ స్థానిక కార్యకర్తలు, నేతలు భక్తి, ఆచార పరంపరల పరిరక్షణలో తనకంటూ దోహదం చేస్తున్నట్లు తెలిపారు.

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది ...అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది



**సామాన్యుడి అస్త్రం, గచ్చిబౌలి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది.. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించిన ట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షులు విఠల్, సీనియర్ నాయకులు సుమన్,విజయ్, మధు,సాయి, త్రినాథ్, శివ, ఈశ్వర్, దినేష్, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చౌదరి, సంతోష్, రాములు నాయక్, భక్తులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన ఆదివాసులు

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలంలో ఆదివాసీలు కదం తోక్కారు..లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చలో భద్రాచలం పేరిట పిలుపునిచ్చిన ఆదివాసి జేఏసీ సంఘాలు ఆ మేరకు ఈరోజు ధర్మం యుద్ధం పేరిట భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు..ఐతే ఈ సభకు అంచనాలకు మించి ఆదివాసీలు హాజరవడంతో సభా ప్రా?ంగణం కిక్కిరిసిపోయింది..సుమారు 50 వేలకు పైచిలుకు ఆదివాసికి చెంధిన 9 తెగల ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చారు.భద్రాచలం చెరుకున్న ఆదివాసీలు ముందుగా గిరిజన సాంప్రధాయ నృత్యాలతో బ్రిడ్జి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు..పెద్దయెత్తున ఆదివాసీలు పోలోగొన్న ఈ కార్యక్రమంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు

# పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు.ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు. గత 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో '1ుజీఎతిశ్రీఓఎ' వంటి వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు.తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై




3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమిషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు.

# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27, 2025 రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలోఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ.. తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటుచేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు.



### టీవీకే నాయకులపై కేసు నమోదు

అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకుకదిలారని.. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

### కావాలనే విజయ్ ఆలస్యంగా వచ్చారు
### కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది" అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళగన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకే ఆ పరిశీలన అని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో కుట్రకోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలంటూ టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది.

### కరూర్ పై కమిటీ

తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

### చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.. కరూర్ తొక్కిసలాట ఘటనలో 41కి చేరిన మృతుల సంఖ్య

కరూర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. దాంతో ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరూర్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు సుగుణ శనివారం రాత్రి నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయింది. ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరగా.. వారిలో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నారు. ఆ 10 మంది చిన్నారుల్లో ఐదుగురు బాలురు కాగా.. మరో ఐదుగురు బాలికలు. మృతుల్లో 34 మంది కరూర్ జిల్లాకే చెందిన వారు కాగా.. ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందిన వారు ఇద్దరేసి ఉన్నారు. మరొకరు సాలెం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. ఓ 28 ఏళ్ల మహిళ, తన ఇద్దరు పదేళ్లలోపు కుమార్తెలు కూడా ఈ ఘటనలో మరణించారు. అక్టోబర్‌లో పెళ్లి కోసం నిశ్చితార్థం జరిగిన 24 ఏళ్ల యువకుడు, 24 ఏళ్ల యువతి కూడా ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి

**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా..



విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నిజమైన జాతీయవాదులు
## నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్

భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.




## మళ్లీ 'మెలోడీ' మూమెంట్:
## జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట

**ఢిల్లీ:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. I Am Giorgia — My Roots, My Principles పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.




## 'రాహుల్ ప్రాణాలకు ముప్పు'

**న్యూఢిల్లీ:** ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హోంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హోంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.



## కన్సల్టెంట్‌గా పనిచేశా..
## రూ.241 కోట్లు సంపాదించా

**పాట్నా:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ. 31 కోట్లు జీఎస్టీగా, రూ. 20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.




## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

అమెరికాలో లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాజీనామా చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ రాజీనామా కార్యక్రమంలో భాగంగా లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. దీనికి మంగళవారం తుది గడువు కావడంతో అంగీకరించిన వారందరూ ఆ రోజున రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయకపోతే పెద్ద ఎత్తున తొలగింపు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలను వైట్‌హౌస్ ఆదేశించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం. కాగా చెప్పినట్లు రాజీనామా చేసిన ఉద్యోగులకు ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ ఇచ్చి ఆ ఎనిమిది నెలల కాలానికి వేతనాలు, ఇతర ప్రయోజాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు కోసం ప్రభుత్వానికి 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు కానుంది. అయితే ఉద్యోగుల తగ్గింపుతో దీర్ఘకాలికంగా ఏటా 28 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు.


## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ
## కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.



# మోగిన నగారా

**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.




**అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్**

రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 9 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 9 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 11 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 12 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 15 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలివిడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 13 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 13 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 15 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 16 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 19 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 17 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 17 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 19 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 20 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 23 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా
అక్టోబర్ 31 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 21 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 21 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 23 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 24 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 27 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా
**నవంబర్ 4 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన**

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 3**
అక్టోబర్ 25 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 25 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 27 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 28 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 31 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 31 – సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 8 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవ్వరికి నష్టం రాదు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు

**రూ. 5కే భోజనం**

గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే




హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (ూఊఉ) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

# ఆ ఉద్యోగాల్లో 66 శాతం మంది వారే!

తెలంగాణ గ్రూప్ 1 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. నోటిఫికేషన్ విడుదల చేసిన 14 నెలలోపే ఫలితాలను విడుదల చేసి రికార్డు నెలకొల్పింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. 562 మంది గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈసారి ఫలితాల్లో మహిళలు గణనీయమైన పురోగతి సాధించడం విశేషం. జనరల్ మెరిట్ టాప్ -10లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇక టాప్-50లో 25 మంది, టాప్-100లో 41 మంది మహిళలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతూ వస్తోందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో మహిళా అధికారుల సంఖ్య బాగా పెరుగుతోంది. తాజాగా వెల్లడైన గ్రూప్-1 ఫలితాల ఆధారంగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు కొత్తగా కేటాయించిన ఉద్యోగుల్లో 66 శాతం మంది మహిళలు ఉన్నారు. శిక్షణ పూర్తైన తర్వాత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లుగా జీఎస్టీ సంబంధిత వ్యవహారాలను వీరు పర్యవేక్షిస్తారు.

**48 మందిలో 31 మంది వారే!**

తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో ప్రస్తుతం 8 మంది మహిళా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఈ డిపార్ట్‌మెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతోందని సీనియర్ అధికారి కె. హరిత తెలిపారు. 1990 ప్రాంతంలో తన బ్యాచ్‌లో తానొక్కరే మహిళా సీటీవోగా ఉన్నానని గుర్తు చేసుకున్నారామె. తాజాగా ప్రభుత్వం 48 మందిని సీటీవోలుగా నియమించగా, వీరిలో 31 మంది మహిళలు ఉండటం విశేషం.



**కీలక పోస్టుల్లో 24 మంది**

కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ల సహా 34 కీలక పోస్టులు ఉన్నాయి. వీటిల్లో 24 మహిళలు ఉన్నారు. 1996లో 8 మంది మహిళలు ఈ విభాగంలో చేరారు. అప్పటి నుంచి క్రమంగా మహిళా ఉన్నతోద్యోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత చాలా మంది అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయారు. వీరిలో ఎక్కువ మంది పురుషులు ఉన్నారు. దీంతో తెలంగాణ వాణిజ్య విభాగంలో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుని తమదైన ముద్ర వేయడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి మెరుగైన విశ్లేషణాత్మక నైపుణ్యాలు అవసరమని సీనియర్ మహిళా అధికారి ఒకరు అన్నారు. వాణిజ్య పన్నులకు సంబంధించిన నియమ నిబంధనలు తరచు మారుతుంటాయని, దానికి అనుగుణంగా ఉద్యోగులు అప్‌డేట్ కావాల్సి ఉంటుందని వివరించారు. ఉద్యోగ, వ్యక్తిగత జీవితాన్ని బాలెన్స్ చేసేవిధంగా ఉండడం వల్లే ఎక్కువ మంది మహిళలు ఈ వాతావరణంలో పనిచేయడానికి ఇష్టపడుతున్నారని వెల్లడించారు. గతంలో వాణిజ్య పన్ను శాఖ కమిషనర్లుగా పనిచేసిన టికె శ్రీదేవి, నీతు ప్రసాద్ (%చీవవ్‌బ ూతీఱంఝఱం%) వంటి అధికారులు మహిళా శక్తిని చాటిచెప్పారు. సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం చెలాయించే ఉన్నత ఉద్యోగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని చెప్పడానికి వాణిజ్య పన్నుల విభాగం నిదర్శనంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

**హైదరాబాద్ :** స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్కడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..



-మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని వ్యాఖ్యానించారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు ఏరంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

## సరస్ మేళా.. గ్రామీణ స్ఫూర్తికి అద్దం పడుతోంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్:** శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. "మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి" అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.





# సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా మూవీ.. ఆసక్తిగా టైటిల్!

జబర్దస్త్ కామెడీ షో ఫేమ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు లాంటి చిత్రాలతో మెప్పించాడు. తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. తన కెరీర్‌లో వస్తోన్న ఐదో చిత్రానికి హైలెస్సో అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈ నాలుగు భాషల్లోనూ రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా హీరోగా మారనున్నారు.

# థామ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న లేటెస్ట్ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ 'థామ'. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న 'థామ' నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ రాగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తుమ్మెరేనహుయే' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో రష్మిక లుక్ అండ్ డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తుమ్మెరేనహుయే సింగిల్ ఫుల్ సాంగ్ రేపు (సెప్టెంబర్ 29)న రాబోతున్నట్లు తెలుపుతూ.. 'లవ్ అండ్ హార్ట్ బ్రేక్ తర్వాత ప్రతీ అమ్మాయి యొక్క వాయిస్ సాక్షిగా చూడండి' అనే క్యాప్షన్ ఇచ్చారు. ప్రజెంట్ ఈ సాంగ్ ప్రోమో రష్మిక ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న ఈ మూవీ దీపావళి స్పెషల్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

# విక్రమ్‌తో సినిమా.. కథ విన్న తర్వాత రిజెక్ట్ చేశారు: డైరెక్టర్



కోలీవుడ్ నటుడు విక్రమ్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉన్నారు. ఆయనకు కథ నచ్చిందంటే అందులో నటించడానికి ఎంతవరకైనా వెళతారు. అయితే కథ ఆయనకు నచ్చాలి అంతే. వీరదీరసూరన్ చిత్రం తర్వాత విక్రమ్ ఇప్పటివరకు మరో చిత్రంలో నటించలేదు. అయితే పలు కథలు వింటున్నారు. అలా 96, సత్యం సుందరం చిత్రాల దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నటించనున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. అయితే అది కూడా సెట్ పైకి వెళ్లలేదు. అందుకు కారణాలను దర్శకుడు ప్రేమ్‌కుమార్ తెలుపుతూ.. తాను విక్రమ్ హీరోగా చిత్రం చేయాలని భావించినప్పుడు కథ రెడీ కాలేదని తెలిపారు. అయితే తన వద్ద ఉన్న రెండు కథలు సింగిల్ లైన్‌లను ఆయనకు వినిపించానని చెప్పుకొచ్చారు. అందులో విక్రమ్‌కు ఒక కథ నచ్చడంతో చేద్దామని కూడా చెప్పారు. దీంతో తాను పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి విక్రమ్ కు చెప్పగా ఆయన ఈ స్క్రిప్ట్ కాదు మీరు చెప్పిన ప్రేమకథా చిత్రం చేద్దామని మరోసారి చెప్పారు. అయితే ఓ చిత్రానికి కథను సిద్ధం చేసిన తర్వాత మరో కథను రెడీ చేయడానికి చాలా సమయం పడుతుందని విక్రమ్‌తో తాను చెప్పానన్నారు. దీంతో విక్రం హీరోగా చేయాల్సిన కథ అలా నిలిచిపోయిందని దర్శకుడు ప్రేమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఆయన మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ హీరోగా చిత్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఫహాద్ ఫాజిల్‌కు మలయాళంతో పాటు తెలుగు, తమిళంలోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన ఇటీవల వడివేలుతో కలిసి నటించిన మారిశన్ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో ఫాహత్ ఫాజిల్ నటించే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందన్నది గమనార్హం.

# టీమిండియాకు కొత్త టాస్క్.. మరో మూడు రోజుల్లో ప్రారంభం

ఆసియా కప్ 2025లో భారత్ విజేతగా నిలిచింది. నిన్న (సెప్టెంబర్ 28) జరిగిన ఫైనల్లో పాక్‌ను ఓడించి 9వ సారి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ దాదాపు 20 రోజుల పాటు సాగింది. భారత్ ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా నిలిచింది. గ్రూప్ దశలో యూఏఈ, పాకిస్తాన్, ఒమన్‌పై విజయాలు సాధించిన టీమిండియా.. సూపర్-4లో పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకపై గెలుపొందింది. ఫైనల్లో మరోసారి పాక్‌పై గెలిచి టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈ టోర్నీలో భారత్‌కు శ్రీలంక ఒక్కటే కాస్త టఫ్ ఫైట్ ఇచ్చింది. పాక్‌తో తలపడిన మూడు సందర్భాల్లో టీమిండియాదే పైచేయిగా నిలిచింది. ఆసియా కప్ అనంతరం టీమిండియా స్వదేశంలో వెస్టిండీస్‌తో (%×అఒఱు జం ఔవర్ ×అఒఅవం%) రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆసియా కప్ తర్వాత కేవలం 3 రోజుల గ్యాప్‌లోనే భారత్, వెస్టిండీస్‌తో తలపడనుంది. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తొలి టెస్ట్ జరుగనుంది. అనంతరం అక్టోబర్ 10 నుంచి 14 వరకు న్యూఢిల్లీలో రెండో టెస్ట్ జరుగుతుంది.




ఈ సిరీస్ కోసం ఇరు జట్లను ఇదివరకే ప్రకటించారు. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా కొనసాగనుండగా.. విండీస్‌కు రోస్టన్ ఛేజ్ సారథ్యం వహిస్తాడు. ఈ సిరీస్‌కు ఇంగ్లండ్‌లో గాయపడ్డ భారత రెగ్యులర్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ధృవ్ జురెల్, ఎన్ జగదీసన్ వికెట? కీపర్ బ్యాటర్లుగా ఎంపికయ్యారు. కొత్తగా దేవ్‌దత్ పడిక్కల్ జట్టులోకి వచ్చాడు. కరుణ్ నాయర్ స్థానాన్ని అతను భర్తీ చేయనున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ సందర్భంగా గాయపడిన నితీశ? కుమార్ రెడ్డి ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. విండీస్ జట్టులో ఎక్కువ శాతం కొత్త ముఖాలు ఉన్నాయి. బ్యాటింగ్‌లో షాయ్ హోప్, బౌలింగ్‌లో అల్జరీ జోసఫ్ మాత్రమే కాస్త అనుభవజ్ఞులు. ఈ సిరీస్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జియో హాట్‌స్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుంది.

భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, ఎన్. జగదీశన్ (వికెట్‌కీపర్), మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్

వెస్టిండీస్: రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), కెవ్లాన్ ఆండర్సన్, తేజ్‌నరైన్ చంద్రపాల్, జాన్ క్యాంప్‌బెల్, జోహన్ లేన్, అలిక్ అథానాజ్, బ్రాండన్ కింగ్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హోప్, టెవిన్ ఇమ్లాచ్, జోమెల్ వారికన్, ఆండర్సన్ ఫిలిప్, అల్జరీ జోసఫ్, జేడన్ సీల్స్, ఖారీ పియెర్

## క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం

రేపటి నుంచి (సెప్టెంబర్ 30) మహిళల క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి భారత్ శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. నవంబర్ 2 వరకు జరిగే ఈ క్రికెట్ పండుగలో మొత్తం 8 జట్లు (భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక) పాల్గొంటున్నాయి. 5 వేదికలపై 34 రోజుల పాటు 31 మ్యాచ్‌లు జరుగనున్నాయి. మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో ఇది 13వ ఎడిషన్.

మ్యాచ్‌లు ఎక్కడ జరుగుతాయి..?

భారత్‌లో: గౌహతి, ఇండోర్, విశాఖపట్నం, నవి ముంబై

శ్రీలంకలో: కొలంబో

కొలంబోలో మొత్తం 10 మ్యాచ్‌లు జరుగుతాయి. పాకిస్తాన్ జట్టు ఆడే అన్ని మ్యాచ్‌లు ఇక్కడే షెడ్యూల్ అయ్యాయి.

**మ్యాచ్ టైమింగ్స్..**

ఒక్క మ్యాచ్ మినహా అన్ని మ్యాచ్‌లు భారతకాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతాయి. అక్టోబర్ 26న న్యూజిలాండ్ %జం% ఇంగ్లండ్ మ్యాచ్ మాత్రం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.



జట్ల కెప్టెన్లు..

భారత్- హర్మన్‌ప్రీత్ కౌర్

ఆస్ట్రేలియా- అలిస్సా హీలీ

ఇంగ్లాండ్- నాట్ స్కివర్-బ్రంట్

న్యూజిలాండ్- సోఫీ డివైన్

పాకిస్తాన్- ఫాతిమా సనా

దక్షిణాఫ్రికా- లారా వోల్వార్ట్

బంగ్లాదేశ్- నిగార్ సుల్తానా జోటి

శ్రీలంక- చమారి అటపత్తు

**భారత మ్యాచ్‌లు..**

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - గౌహతి

అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో

అక్టోబర్ 12: భారత్ -ఆస్ట్రేలియా - విశాఖపట్నం

అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్

## స్పోర్ట్స్

### గాయాలతో వేగలేక.. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఇంగ్లండ్ పేసర్..!



ఇంగ్లండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన పదిహేనేళ్ల సుదర్ఘీ కెరీర్‌కు సోమవారం అల్విదా చెప్పేశాడీ పేస్‌గన్. భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందే గాయం నుంచి కోలుకున్న వోక్స్ %ా% మరోసారి గాయపడడంతో కెరీర్ ప్రమాదంలో పడింది. చివరిదైన ఓవల్ టెస్టులో ఎడమ భుజం పక్కకు జరగడంతో యాషెస్ సిరీస్‌లో ఆడాలనుకున్న అతడి కల చెదిరింది. దాంతో.. గాయాలతో వేగలేకనే తనకెంతో ఇష్టమైన ఆటకు దూరమవ్వాలని నిర్ణయించుకున్నాడీ స్పీడ్‌స్టర్. 'క్రికెట్‌కు వీడ్కోలు పలకాల్సిన సమయం వచ్చేసింది. అందుకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నా. ఇంగ్లండ్ తరఫున ఆడాలనేది నా చిన్నప్పటి కల. నా డ్రీమ్‌ను నిజం చేసుకున్నందుకు చాలా అదృష్టవంతుడిని. ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించడం, మూడు సింహాలు ముద్రించి ఉన్న జెర్సీని ధరించడం.. గత పదిహేనేళ్లుగా మైదానంలో సహచరులతో గడపడం మర్చిపోలేని జ్ఞాపకాలను మిగిల్చాయి. టీమ్‌మేట్స్‌లో చాలామంది నాకు జీవితకాల మిత్రులుగా మారిపోయారు. ఇన్నేళ్ల నా కెరీర్‌ను చూసి నేను చాలా గర్వపడుతున్నాను' అని వోక్స్ తన వీడ్కోలు సందేశంలో పేర్కొన్నాడు. అంతేకాదు తన ఈ ప్రయాణంలో ఎంతగానో సహకరించిన అభిమానులు, కుటుంబం, భార్య అమీ, కూతుళ్లు లైలా, ఎవీలకు కృతజ్ఞతలు తెలపాడు వోక్స్. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో చివరిదైన ఓవల్ టెస్టులో ఫీల్డింగ్ చూస్తూ గాయపడ్డాడు వోక్స్. ఎడమ భుజం స్థానభ్రంశం చెందడంతో నొప్పితో మైదానం వీడిన అతడు ఐదో రోజు జట్టు కోసం క్రీజులోకి వచ్చాడు. చేతికి పట్టీతో వచ్చిన అతడు అట్కిన్సన్‌తో కలిసి పోరాడాడు. కానీ, సిరాజ్ సంచలన స్పెల్‌తో సూపర్ విక్టరీ కొట్టిన టీమిండియా సిరీస్ సమం చేసింది. ప్రస్తుతం కోలుకుంటున్న అతడిని యాషెస్ సిరీస్ కు పక్కనపెట్టేశారు సెలెక్టర్లు. ఇక గాయాలతో వేగించి చాలు.. జట్టుకు తన సర్వీస్ కూడా చాలు అనుకున్నాడు కాబోలు.. రిటైర్మెంట్ వార్తతో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుకు షాకిచ్చాడు వోక్స్.

**62 మ్యాచుల్లో 192 వికెట్లు**

ఆస్ట్రేలియాపై 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ 62 మ్యాచుల్లో 192 వికెట్లు తీశాడు. విదేశాల్లో కంటే స్వదేశంలోనే ప్రమాదకరమైన బౌలర్‌గా ముద్ర పడిన వోక్స్ ఇంగ్లండ్ గడ్డపైనే 23.47 సగటుతో 148 వికెట్లు పడగొట్టాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు, సెంచరీతో 'లార్డ్స్ హానర్స్ బోర్డు'లోకి ఎక్కాడీ లెజెండరీ బౌలర్. ఇయాన్ మోర్గాన్ సారథ్యంలో వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో వోక్స్ సభ్యుడు. జోస్ బట్లర్ నేతృత్వంలో పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాడీ పేసర్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.